పత్రికాప్రకటన కాకినాడ, ఆగస్టు 25, 2018.

కాకినాడ డివిజన్‌లోని 10 ఫారెస్ట్ బ్లాకులకు గాను రాజవరం, డి.పోలవరంలో రెండు బ్లాక్‌లు సెక్షన్ 15 ప్రకారం రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించడానికి నోటిఫికేషన్ చేసిన వాటిని ప్రభుత్వం నుండి ఆమోదం వచ్చిన వెంటనే పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో రిజర్వేషన్ ఆఫ్ ఫారెస్ట్ బ్లాక్స్ కాకినాడ, చింతూరు డివిజన్లకు సంబంధించిన అంశాలపై జాయింట్ కలక్టర్ ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ రాజవరం, డి.పోలవరం బ్లాకులకు సంబంధించి ప్రభుత్వంకు పంపిన ప్రతిపాదనలు ఆమోదం వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. బిళ్ళనందూరు, ఎస్.పైడిపాల, బౌరువాక, అంగులూరు, పురుషోత్తపట్నం, గిరిజనాపురం, డి.జగన్నాధపురం, కన్నారం ఎనిమిది బ్లాకులకు, ఫారెస్ట్, రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వే చేసి ,సమస్యలు పరిష్కరించి, సెక్షన్ 15 ప్రకారం నోటిఫికేషన్‌కు చర్యలు చేపట్టాలన్నారు. అటవీ శాఖ డిజిటల్ సర్వేకి కావల్సిన నిధులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. చింతూరు డివిజన్ నందు 12 బ్లాకులకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు సర్వే చేసి, సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు. పోడు వ్యవసాయం చేసే గిరిజనులు, ఇతరులకు పట్టాలు ఇచ్చిన భూములను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. గతంలో పేదవారికి పట్టాలు ఇచ్చివుంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలన్నారు. అటవి ప్రాంతానికి సరిహద్దు సమస్యలు ఉంటే సర్వే చేయించి, వాటిని పరిష్కరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో చింతూరు డిఎఫ్ఓ వి.సాయిబాబు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి వి.డేవిడ్‌రాజు, సర్వే ఏడి జి.నూతన్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, తహశిల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )